# అమ్మమ్మ-పెద్దమ్మ

* *
*

శ్రీమతి భాగవతుల రాజేశ్వరి

* *
*

"అక్కా, అక్కా." అని కేకమీద కేక వినిపించేయి, నాకు చాలా కోపం వచ్చింది.

"ఎందుకలా? వస్తూంటేనే, అరుస్తావేఁవిటి?" అనే తూాల కసురుతో వంటింట్లోంచి పైకివచ్చి ఎదుర్కొన్నాను నీలాన్ని. నీలం—చిరునవ్వు ముఖం చూడగానే నా కోపఁవల్లా ఎక్కడి కక్కడే చెల్లా చెదరైంది. సాఫీగా ప్రశ్నలు వెయ్యటాని కారంభించేను.

"నీలం, ఎందుకురా అంతలా సుగ్రీవ బొబ్బతో పిల్చేవు!"

"సుగ్రీవుడంటే?"

"కోతి మనిషి."

"నేను నీకు కోతిమనిషిలా కనపడున్నానా? పోన్లే—"

"ఓస్, ఏం కోపం!—మరెందుకు పిల్చేవో చెప్పు?"

"నిన్న కబురడుగుదాఁవని—నువ్వు చెప్పిన సుగ్రీవుడుగి ఏవూరు?"

"ఏదైతేనేం, వాడిప్పుడు లేడు. నీ ప్రశ్నేదో చెప్పు. అవతల అన్నం ముద్దయిపోతూంది—"

"వేఁఖు, వాళ్ల అమ్మమ్మ వచ్చిందని చెప్పేడు, అమ్మమ్మ అంటే ఎవరు?"

"అమ్మ తల్లి అన్నమాట."

"ఓయ్ బాబోయ్! అమ్మతల్లా వాళ్ళింటికి వచ్చింది?"

"అమ్మ తల్లంటే ఏఁవి టనుకుంటున్నావు?"

"గుళ్ళో ఉంటుంది, మరి, అందరూ పూజ చేస్తారే అది కాదూ?"

"ఛ, ఛా—అది వేరు. అమ్మమ్మంటే అమ్మకి అమ్మ. తెలిసిందా?"

"మరి గుళ్లో అమ్మ తల్లి మాటో?"

"అది వేరని చెప్పేను కానూ? మరి అట్టే విట కొంకి ప్రశ్నలు వెయ్యక వెళ్లు."




"విటక వెంకా? అది ఎవళ్ల పేర అక్కా?"

"అదుగో, అడ్డ దిడ్డపు ప్రశ్నలు వెయ్యొద్దనే చెప్తూన్నా—తెలిసిందా?"

“పోన్లె కోప్పడకు. మరో ప్రశ్న వుండి పోయింది. కాని వెళ్లిపోతా.”

“సరే వెళ్లు. ఎవళ్లమీదా అలక?” అన్నాను. కోపంగా, కాని నాకో ప్రశ్నేదో వినాలనే చాలా కుతూహలంగా ఉంది. నీలం అది తెలిసే తాపీగా నడుస్తూ, వెనక్కి మధ్యమధ్య చూసి నవ్వుతూ వెళ్తున్నాడు. నేను మరి వూరుకో లేకపోయా.

“నీలం, యిలారా, ప్రశ్నేఁవిటో చెప్పు చూతాం.”

“ఏఁవమ్మా, వెళిపోమన్నావ్!” అంటూ పకపక నవ్వుతూ నావద్ద కొక్క చెంగు వేసి వచ్చి చేరాడు.

“మరి వేగిరం ఆ ప్రశ్న చెప్పు.”

“ఊఁ. పెద్దమ్మంటే ఎవరు?”

“తల్లికి అక్కయ్య.”

“అయితే పెద్దమ్మ అంటే ఆడదే అన్నమాట?”

“అవునే—అడిగే దేఁవిటి వేరే!”

నాకేఁవీ అర్థం కాలేదు. ఎందుకా ప్రశ్నలు వేస్తున్నాడా అనుకున్నా. ఇలాంటి మొండి ప్రశ్నలు వేసే కుర్రాళ్ల నందర్నీ తన్నా లనిపించింది. అంతలో వూరుకున్నాడా, నాకు మరింత గాభరా ఎత్తేట్టు మరో ప్రశ్న.

“చచ్చు పెద్దమ్మ. అంటే మొగాళ్ళే నేఁవిటి?”

“ఏఁవిటా ప్రశ్నలు? మతి లేదేఁవిటి నీకు?” అని వోకసురు కసిరేను. కాని నీలం మరేం జంకలేదు.

“మరి, పెద్దమ్మంటే ఆడదన్నావు—చచ్చు పెద్దమ్మంటే మొగాడే కదూ?”

“ఎవళ్లన్నారు?”

“నువ్వు.”

“ఎప్పుడన్నాను? కల గంటున్నా వేఁవిటి?”

“మరి నన్నప్పు డప్పుడు—చచ్చు పెద్దమ్మా—అంటావు!”

“బాగుంది, నీ మొండి ప్రశ్నలూ నువ్వూను. వెళ్లవతలికి మరి వేపుకు తినక.”

“కూర వేచుతారు కదూ! మనుష్యుల్నీ నా వేపడం? అంటే ఎలాగ?”

“ఆఁ? అవును. అంటే మనుష్యుల్ని బాధ పెట్టడం తెలిసిందా, దొంగా—” అంటూ చెయ్యి ఆన్చాను ఆ చిన్న నడ్డిమీద, చిన్న చరుపు చరుద్దాఁవని, కాని యీలోగానే, “అమ్మమ్మ, పెద్దమ్మ—అమ్మమ్మ, పెద్దమ—” అంటూ నాలుగు మొగ్గలేసి వీధులోకే దాటేశాడు నీలం.

—(౦)—

☞ ముందు డబ్బును మనియార్డరు ద్వారా పంపువారికి తపాలా ప్యాకింగ్ చార్జీ లుచితము.

# హస్త శాస్త్రము

విశదముగా తెలియఁగల 300 చిత్రములతోఁ గూడి స్త్రీ బాలురకు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీ గ్రంథముచేత ఆయుస్సు, వివాహ లాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము,



సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి, ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేక విషయములను సులభముగా దెలిసికొనవచ్చును ఇంకను విధి ప్రేరణయును, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గు సాధనంబు లన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పంబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పకవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్ప సాహసింతురనుటకు నెంతయు సందియంబు లేదు.

దీని వెల రూ. 2. (తపాలా ఖర్చులు ప్రత్యేకము)

ఓరియంటల్ బుక్కు డిపో, మద్రాసు.